సబ్‌జైలును సందర్శించిన జడ్జి

ఖైదీలతో మాట్లాడుతున్న జడ్జి బాబా ఫక్రుద్దీన్

ప్రజాశక్తి - రాయచోటి

సీనియర్ సివిల్ జడ్జి బాబాఫక్రుద్దీన్ గురువారం రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను విజిట్ చేశారు. రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జైలు పరిసరాలను, రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో రాయచోటి సబ్ జైలు సూపరింటెండెంట్, ప్యానల్ న్యాయవాది, ఖైదీలు పాల్గొన్నారు.

మెడికల్ మాఫియా

- అనారోగ్య బాధితుల నిలువు దోపిడీ
- మందుల పేరుతో దోచుకుంటున్న వైనం
- దుకాణాలపై కొరవడిన పర్యవేక్షణ

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో మెడికల్ మాఫియా కొనసాగుతోంది. రోగులను అటు వైద్యులు, ఇటు బిస్లెరి పేరుతో స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు, ల్యాబ్ టెక్నీషియన్లు దోచుకుంటున్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఏదో ఒక అనారోగ్యంతో ఆసుపత్రికి వెళితే మెడికల్‌గా వైద్యులు రక్త, గళ్ల పరీక్ష వంటివి చేయించుకుని రావాలంటూ వారే డయాగ్నోస్టిక్ సెంటర్ల ప్రిస్క్రిప్షన్‌పై రాయిస్తున్నారు. ఇలా రాయించడం వల్ల సంబంధిత ఆస్పత్రికి లేదా వైద్యుడికి కొంత కమీషన్ వస్తుంది. తీరా వైద్యం కోసం డాక్టర్ విలువైన మందులను రాసిస్తే వారి పది రోజుల పాటు వాడాలంటూ రోగికి ఇస్తారు. ఇలా చిన్న జబ్బుకు ఆస్పత్రికి వెళ్తే పెద్దమొత్తంలో ఫీజులు వసూలు చేసే వారి జేబులను ఖాళీ చేయిస్తున్నారు. రోగికి వచ్చిన జబ్బుకంటే ఆస్పత్రికి వెళ్తే చేసే నిలువు దోపిడీని తలుచుకుంటేనే ప్రాణాలు పోయేలా ఉంది. అన్నమయ్య జిల్లాలో 1258 మందుల షాపులు ఉన్నాయి. రోగి మందులు షాపుకి వెళితే అక్కడ షాపులో ఉన్నటువంటి వ్యక్తి మాత్రలు కత్తిరించి లెక్కలు వేసి ఇంత అవ్వాలి అంటూ చెబుతారు. వారు ఎంత చెప్పితే అంత చెల్లించి మందులు తీసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అక్కడ ఎలాంటి రాయితీ లు కూడా ఉండవు. కానీ గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులు ఇవేమీ అడిగే పరిస్థితి కూడా లేదు. ఇలా చదువు రాని వారి నుండి జిల్లా వ్యాప్తంగా ఇష్టారాజ్యంగా మెడికల్ మాఫియా పేరుతో ఇష్టా రాజ్యంగా మందులలో రేట్లు పెంచి దోచుకుంటున్నారు. కొంతమంది ఏకంగా అనుమతులు లేకుండా వైద్యులు సొంతంగానే మెడికల్ షాపులు పెట్టుకొని ఇంట్లో వాళ్లే ఆ మెడికల్ షాప్‌లో పనిచేస్తూ మరి దోచుకుంటున్న వైనం కూడా ఎక్కువగా ఉంది. మందుల షాపులలో కచ్చితంగా బి ఫార్మసీ చేసిన వారి సర్టిఫికెట్‌తో మందులు షాపు నిర్వహించారు. కానీ పెత్తనం ఒకరిది అన్నట్టుగా బి ఫార్మసీ పూర్తయిన మహిళ కానీ పురుషుడు కానీ వారి సర్టిఫికెట్లను అంతో ఇంతో సంవత్సరానికి అప్ప జెప్పి వారి సర్టిఫికెట్లను తీసుకొని దుకాణంలో పెట్టి ఆ సర్టిఫికెట్ ద్వారా వీళ్లు మందులు విక్రయాలు చేస్తూ సాగిస్తున్నారు. ముఖ్యంగా మెడికల్ షాప్‌లో పనిచేసేవారు చదువుకున్నవారై ఉండాలి. ఇంట ర్మీడియట్ ఫెయిలైన వారు కూడా నేడు డాక్టర్ ఇచ్చే ప్రిస్క్రిప్షన్ సంబంధించిన మందులను ఇస్తూ సాగిస్తున్నారు. తక్కువ జీతానికి వచ్చే వారిని దుకాణాల్లో పెట్టుకొని వారి ద్వారా వ్యాపారాలు విచ్చలవిడిగా సాగిస్తున్నారు. ముఖ్యంగా మందుల షాపుల్లో పనిచేసే వారు కచ్చితంగా బిఎస్‌సి సమాన విద్య పూర్తి చేసిన వారు మందులు దుకాణంలో పని చేసేందుకు అర్హులు. అలాంటివారు వేళ్ల మీద లెక్కించే పరిస్థితి ఉంది. అంతేకాదు చదువుకున్న వారిని ల్యాబ్ టెక్నీషియన్ సహాయకులుగా పెట్టుకొని డబ్బులు దండుకుంటున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం మందుల ధరల పట్టికను కచ్చితంగా ఆయా దుకాణాలు వద్ద పొందుపరచాల్సి ఉంది. ఏ ఒక్కరు కూడా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించిన పాపాన పోలేదు. రూపాయికి రూపాయి చొప్పున మందుల నీ సొమ్ము చేసుకుంటున్నారు. కానీ ఇలాంటి వారిపై సేల్ టాక్స్ అధికారులు కూడా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తుంటారు.

పుట్టగొడుగుల్లా ఆర్ఎంపిలు..

జిల్లాలో వివిధ మండల, గ్రామీణ ప్రాంతాలలో కూడా రీజనల్ మెడికల్ ప్రాక్టీస్ అని బోర్డు పెట్టుకొని వైద్యం చేసేవారు పుట్టగొడుగుల్లా పెరిగిపోతున్నారు. అలాంటివారు వైద్య సేవలు చేస్తూ వారే సెలైన్ పెట్టడం మందులు అమ్మడం వంటివి కూడా చేస్తున్నా అటువంటి వారిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఔషధ తనిఖీ అధికారులు ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శలు భారీగా వినిపిస్తున్నాయి. డయాబెటిస్ రోగులకు ప్రతినెలా రక్త పరీక్షలు చేయించుకోవాలంటూ వైద్యులు సూచించి వారికి వెళ్లి ఆ పరీక్షలు చేయించుకునేంత వరకు కనీ వ్యాధి పరిస్థితి తెలియజేయలేకుండు రోగులను భయభ్రాంతులకు గురిచేస్తూ డబ్బులు దోచుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు మందులషాపులపై ప్రత్యేక నిఘా ఉంచి ధరల నియంత్రణ కట్టం వేస్తారని స్థానికులు కోరుకుంటున్నారు. అలాగే ఆర్ఎంపి వైద్యశాలలపై నిగా పెట్టి అక్కడ ఎలాంటి వైద్యం చేస్తున్నారో వారు ఎంతవరకు చదువుకున్నారో వారి ఆర్ఎంపి సర్టిఫికెట్ ఉందా లేదా అన్న విష యాలను కూడా గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఔషధ తనిఖీ అధికారులు మందుల షాపులపై ప్రత్యేక నిఘా ఉంచి దారులను నియంత్రణ ఉంచాలని జిల్లా లోని పలువురు కోరుతున్నారు.

ఆస్పత్రికి వెళ్లాలంటే భయమేస్తోంది

ఏదైనా చిన్నపాటి దగ్గు, జ్వరం వచ్చినా కూడా ఆసుపత్రి వెళ్లాలంటే భయమేస్తుంది. ఆసుపత్రులలో పరీక్షల పేరుతో డబ్బులు అధికంగా తీసుకుంటున్నారు. అధిక మొత్తంలో మాత్రలు డాక్టర్లు రాయిస్తున్నారు. మందుల షాపులలో కూడా వారి ఎంత చెప్తే అంత డబ్బు ఇవ్వాల్సి వస్తుంది. అధికారులు స్పందించి ఆర్థిక రేట్ల అమ్ముతున్న మందుల షాపులపై చర్యలు తీసుకోవాలి.

- ఆర్.రామచంద్ర, రాయచోటి.

చర్యలు తీసుకుంటాం

ఇటీవల కాలంలో అన్నమయ్య జిల్లాకు బాధ్యతలు తీసుకున్నాను. జిల్లాలో ఎవరైనా మందుల షాపులో ఎమ్మార్పీ కంటే అధిక రేట్లు తీసుకుంటున్నారని ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. ఎంఆర్‌పి కంటే 10 శాతం డిస్కౌంట్‌తో మందులను అమ్మాలి. నాణ్యతమైన మందులు మాత్రమే అమ్మాలి. ఇంతవరకు అధిక రేట్లు వసూలు చేస్తున్నట్లు మాకు ఎలాంటి ఫిర్యాదు రాలేదు. మందులు షాపులకు అనుమతులు తప్పనిసరి అనుమతులు లేకపోయినా రద్దు చేస్తాం. వరంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మందుల షాపులను తనిఖీ లు చేస్తాం. ఎవరైనా ఫిర్యాదు చేస్తే మందుల షాపులపై తగిన చర్య తీసుకుంటాం.

- సంధ్య, జిల్లా ఔషధ నియంత్రణ అధికారి, రాయచోటి.

నియోజకవర్గాల్లో ఎంఎస్‌ఎంఇ పార్కులు

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో పి4, పాజిటివ్ పీపుల్ పర్సెప్షన్, ఎంఎస్ఎంఇ పార్కులు, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్, జెసి ఆదర్శ రాజేంద్రన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పి4 కార్యక్రమంలో ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శలతో మ్యాప్ చేసే ప్రక్రియ చేపడుతున్నామని చెప్పారు. అన్నమయ్య జిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాలను మార్గదర్శలతో మ్యాప్ చేసే ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలన్నారు. గ్రామ సభల నిర్వహణ బంగారు కుటుంబాల అవసరాల గుర్తింపు తదితర ప్రక్రియలను త్వరగా పూర్తిచేసి మ్యాప్ చేయాలని చెప్పారు. జనాభా నిర్వహణపై ప్రభుత్వ విధానాన్ని తయారు చేసేందుకు ప్రజల నుంచి తీసుకున్న అభిప్రాయాలను సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో ఎంఎస్ఎంఇ పారుల ఏర్పాటుకు అవసర మన భూమి నియోజకవర్గాల్లో కేటాయించాలని తెలిపారు. ప్రపంచ బ్యాంకు చేయూతతో నిర్వహిస్తున్న ర్యాంప్ ప్రాజెక్టులో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ సేవలు పంచాయతీరాజ్ సేవలు, రేషన్ పంపిణీ, దీపం 2.0, ఎపిఎస్ఆర్‌టిసి సేవలపై ప్రజల నుంచి తీసుకున్న అభిప్రాయాలను సమీక్షించుకొని ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలో ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన పెంచి ప్లాస్టిక్ వాడటానికి తగ్గించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఒ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారుల పాల్గొన్నారు.

కురబలకోట పిహెచ్‌సిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

మదనపల్లె : కలెక్టర్ శ్రీధర్ చామకూరి బుధవారం కురబలకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పిహెచ్‌సి) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్‌సిలో మరింత పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన అత్యవసర మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. తనిఖీల సందర్భంగా డాక్టర్ చక్రవర్తితో కలెక్టర్ పలు అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజు ఓపి ఎంతమంది వస్తున్నారు, రక్తపరీక్షలు నిర్వహణ, డయాబెటిస్, హైపర్‌టెన్షన్ వంటి వ్యాధుల బాధితుల సంఖ్య, మందుల కొరత తదితర అంశాలపై సమీక్ష చేపట్టారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది మానవతా దృక్పథంతో పనిచేయాలన్నారు.సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, అవసరమైతే కౌన్సిలింగ్ కల్పించి తగిన మార్గదర్శనం ఇవ్వాలని సూచించారు. ప్రజల అభిప్రాయాలను సిఎం కార్యాలయం సేకరిస్తోందని, ప్రవర్తనకు సంబంధించి ఫీడ్‌బ్యాక్ ఆధారంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి 15 రోజులకు పిహెచ్‌సి, అంగన్వాడీ కేంద్రాలు, స్కూల్స్, హాస్టళ్లను మండల ప్రత్యేకాధికారి, తహశీల్దార్లు, ఎంపిడిఒలు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి విజిట్‌లో విజిటర్స్ బుక్‌లో అభిప్రాయాలు నమోదు చేయాలని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ కురబలకోట చెత్త నుండి సంపద సృష్టి తయారు కేంద్రాన్ని (ఎస్‌డబ్ల్యూపిసి) పరిశీలించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని గృహాల సంఖ్య, పారిశుధ్య సిబ్బంది, తడిపొడి చెత్త వేరు చేసి సేకరణ ప్రక్రియపై సమగ్ర సమాచారం అడిగి తెలుసుకున్నారు. సేకరించిన చెత్తను ఎక్కడ డంప్ చేస్తున్నారన్న అంశంపై కూడా వివరాలు అడిగారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండే ఇంటింటి నుండి చెత్తను వేరు చేసి సేకరించి ఎస్‌డబ్ల్యూపిసికి తరలించాలని అధికారులను ఆదేశించారు. మట్లివారి పల్లి ప్రాంతంలో గ్రీన్ అంబాసిడర్ల కొరత, జీతభత్యాలకు నిధుల సమస్యల గురించి ఎంపీడీవో కలెక్టర్‌కు వివరించారు. తడి, పొడి చెత్తను వేరు చేయకుండా రోడ్డుపై చెత్త వేస్తున్న స్థలాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ధనుంజయులు, ఎంపిడిఒ గంగయ్య, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజలపై భారాలు మోపేందుకే స్మార్ట్ మీటర్లు : సిపిఎం

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా క్యూఆర్ కోడ్లను ప్రదర్శిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రజలపై భారాలు మోపేందుకే ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను తెరపైకి తెస్తోందంటూ సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు అన్నారు. స్మార్ట్ మీటర్లు రద్దు కోరుతూ గురువారం పట్టణంలోని పిఅండ్‌టి కాలనీ, కురవంక, గాంధీ పురం ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మెయిల్ ద్వారా లేఖలు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నడ్డి విరిచే ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లను వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేటర్లకు దోచి పెట్టేందుకే ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్ స్మార్ట్ మీటర్లను తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రయివేటు కంపెనీలు, సంస్థల్లో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేశారని, ప్రజా ఆమోదం లేకుండా ప్రజల ఇళ్లకు కూడా బలవంతంగా బిగించాలనుకోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లు వల్ల ప్రజలకు నష్టం, కార్పొరేట్ సంస్థలకు లాభమని పేర్కొన్నారు. ఒక్కో స్మార్ట్ మీటర్ సుమారు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకూ ఖరీదు ఉంటుందని తెలిపారు. ఆ మొత్తాన్ని ప్రజలే భరించాలని పేర్కొన్నారు. మీటర్లలో లోపం ఏర్పడితే పది యూనిట్లు కరెంటు వాడినా వందమీటర్లు వాడినట్లు రీడింగ్ చూపితే ప్రజలు బిల్లు కట్టి తీరాల్సిన పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లకు రీఛార్జి చేయించుకుంటేనే సరఫరా జరుగుతుందని లేకపోతే దానంతటికదే ఆగిపోతుందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఒక నెల కరెంట్ బిల్లు కట్టలేకపోతే రెండో నెలలో కట్టే సౌకర్యం ఉందని, స్మార్ట్ మీటర్లు పెడితే అలాంటి సౌకర్యం ఉండదని స్పష్టం చేసారు. ప్రజలకు నష్టం కలిగించే ఇలాంటి స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లను బలవంతంగా పెట్టాలని చూస్తే ప్రజలందరూ ఐక్యంగా వాటిని పగలగొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి ప్రస్తుత పరిస్థితే కొనసాగాలే ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నాగరాజు, నరసింహ, జయబాబు, అఫ్రిది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఎస్‌పికి జాతీయ ఎస్‌సి కమిషన్ నోటీసు

- బుద్ధుడి తల నరికిన ఘటనపై 30 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె బుద్ధుడి కొండలో విగ్రహాన్ని ధ్వంసం చేయడం, తల విరగగొట్టి చేతుల్లో పెట్టడం, కిందకు తోసేయడం వంటి అమానవీయ, అసహన చర్యలపై జాతీయ ఎస్‌సి కమిషన్ స్పందించింది. 11న బాస్‌తో కలిసి సమతా సైనిక్‌దళ్ చేసిన ఫిర్యాదును పరిశీలించిన కమిషన్, 16న ఎస్‌పి విద్యాసాగర్ నాయుడుకు నోటీసు జారీ చేసింది. ఘటనపై సంపూర్ణ నివేదికను 30 రోజుల్లోపు సమర్పించాలని, లేదంటే ఆర్టికల్ 338 ప్రకారం కమిషన్‌కు కల్పించిన న్యాయ అధికారాలు వినియోగించి సమన్లు జారీ చేసే అవకాశం ఉందని కమిషన్ నోటీసులో స్పష్టం చేసింది.

ఎస్‌పి, సిఐ, ఎస్‌ఐలపై కేసులు వేస్తాం : శివప్రసాద్

బుద్ధుడి విగ్రహ ధ్వంసం మాత్రమే కాదని, బౌద్ధుల ఆధ్యాత్మిక గౌరవంపై జరిగిన తీవ్ర దాడి అని, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల ఆత్మగౌరవాన్ని, భావప్రకటన స్వేచ్ఛను, మత స్వేచ్ఛను దెబ్బతీసే కుట్రగా భావించాలని భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) వ్యవస్థాపకుడు పిటిఎం శివప్రసాద్ స్పష్టం చేశారు. ప్రభుత్వం, పోలీసు శాఖ, పౌర సమాజం ఈ దుర్ఘటనపై సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు, మదనపల్లె తాలూకా సిఐ కళా వెంకటరమణ, వన్ టౌన్ ఎస్‌ఐ శివకుమార్‌లపై కేసులు వేస్తున్నామని, వీరికి తగిన శిక్ష తప్పదని స్పష్టం చేశారు.

పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలి : పిసిసి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రసాయన ఎరువుల ధరలు అమాంతంగా పెంచడం అన్యాయం, దుర్మార్గమని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి ధ్వజమెత్తారు. గురువారం రాజంపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక వైపు వర్షాలు పడక, గిట్టుబాటు ధర లభించక, అన్నదాత సుఖీభవ పథకం అమలు కాక రైతులు లబోదిబో అంటుంటే గోరుచుట్టు మీద రోకటి పోటులా మోడీ ప్రభుత్వం రసాయన ఎరువుల ధరల అమాంతంగా భారీగా పెంచిందన్నారు. 50 కిలోల పొటాష్ రూ.1535 కాగా రూ.265 పెరిగిందన్నారు. 10-26-26 రూ.1470 కాగా రూ.330, 12-32-16 రూ.1470 కాగా రూ.250 పెరిగిందని పేర్కొన్నారు. అన్ని రకాల ఎరువుల ధరలు పెరిగాయన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందన్నారు. పెంచిన రసాయన ఎరువుల ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని, యూరియా కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం ద్వంద్వ ప్రమాణాలు పాటించడం, రెండు నాల్కల ధోరణి ప్రదర్శించడం శోచనీయమన్నారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లను జగన్ ప్రభుత్వం బిగిస్తే అడ్డుకోమని చెప్పి ఒక వేళ బలవంతంగా బిగిస్తే పగుల గొట్టండని టిడిపి, జనసేన నాయకులు ప్రజలకు చెప్పారని గుర్తు చేశారు. కడప-రాజంపేట, కోడూరు-రేణిగుంట 122 కిలోమీటర్ల నాలుగు వరసల జాతీయ రహదారి రూ.2254 కోట్లతో 2022లో మంజూరైనప్పటికీ పనులు ప్రారంభం కాలేదన్నారు. కార్యక్ర మంలో రాజంపేట అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త పూల భాస్కర్, పిసిసి సభ్యులు అత్తింజేరి శ్రీనాథ్, నరేష్, మహాదేవయ్య, గురవయ్య, విజయకుమారి, శివయ్య నాయుడు, నాగూరు, ఉత్తన్న, వెంకటేష్, నాగరాజు, బాబా పాల్గొన్నారు.

ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఇంటర్, ఎంబిఎ, ఎంసిఎ కోర్సులకు రావాల్సిన పెండింగ్ ఫీజురియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నేటి నాగేశ్వర, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు మదన్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల ఫీజుల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, దీనివలన వేలాది మందికి వివిధ కోర్సులు పూర్తి చేసుకున్న, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన చెందారు. కలాశాలల నుండి తీవ్ర ఒత్తిడికి గురై విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. జిఒ నెంబర్ 77 వలన ప్రయివేట్ కళాశాలల్లో చదువుతున్న పీజీ విద్యార్థులకు ఫీజురియింబర్స్‌మెంట్ లేకుండా చేయడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేశారన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు శ్రీను, చందు, హరినాద్, సుధీర్, కళ్యాణ్ రామ్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు అభిరామ్, హర్ష, దామోదర్ పాల్గొన్నారు.

వీరభద్రస్వామి ఆలయ ఎసిగా కస్తూరి నియామకం

బాధ్యతలు ఇవ్వని ఆలయ అధికారులు - ఆలయంలో నిరీక్షణ

మాట్లాడుతున్న కస్తూరి

ప్రజాశక్తి-రాయచోటి

పట్టణంలోని శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవాలయ అసిస్టెంట్ కమిష నర్‌గా కస్తూరిని దేవదాయ శాఖ అధికా రుల గురువారం నియ మించారు. కస్తూరి గతంలో శ్రీకాళహస్తి దేవాలయ అసిస్టెంట్ కమి షనర్‌గా, కడపలోని దేవాదాయ శాఖ కార్యా లయంలో పనిచే శారు. కస్తూరి అసిస్టెంట్ కమి షనర్‌గా బాధ్యతలు తీసుకునేందుకు వీరభద్రస్వామి ఆలయానికి వచ్చారు. ఈ ఆలయం అన్నమయ్య జిల్లా ఏర్పడక ముందు ఎగ్జిక్యూ టివ్ ఆఫీసర్ బాధ్యతలు నిర్వహించేవారు. జిల్లా ఏర్పడిన తర్వాత ఎగ్జిక్యూటివ్ స్థాయి నుంచి అసిస్టెంట్ కమిషనర్ స్థాయికి పెరిగింది. ప్రస్తుతం ఆలయంలో సీనియర్ అసిస్టెంట్ స్థాయి వ్యక్తే ఇఒగా బాధ్య తలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం దేవాదాయ శాఖ అధికారులు అసిస్టెంట్ కమిషనర్‌ను వీరభద్రస్వామి ఆలయానికి నియమించింది. బాధ్యతలు స్వీకరించడానికి వచ్చిన కస్తూరి ఆలయంలో ఎవ్వరు లేకపో వడంతో నిరీక్షించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. గతంలో కూడా వచ్చిన అసిస్టెంట్ కమిషనర్లను కూడా బాధ్యతలు ఇవ్వకుండా వెళ్లిపో యిన సంఘటనలు ఉన్నాయని విమర్శలు ఉన్నాయి. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ కస్తూరి మాట్లాడుతూ శ్రీకాళహస్తి దేవాలయంలో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తూ బదిలీపై రాయచోటి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ఎసిగా వచ్చానని తెలిపారు. ఇక్కడ పరిస్థితులు సరిలేనని తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ స్థాయి వ్యక్తి బదిలీపై వస్తే ఇక్కడ ఉన్న ఇఒ కలవకుండా వెళ్లిపోవడంతో చాలా బాధాకరమన్నారు.

వ్యవసాయశాఖ ఎడిఎలు బదిలీ

మైదుకూరు, రైల్వేకోడూరు ఎడిఎలకు స్థానచలనం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప, అన్నమయ్య జిల్లాల వ్యవసాయశాఖ ఎడిఎ స్థాయి అధికారులను బదిలీ చేస్తూ జిఒఆర్‌టి 441, 443 పేరిట మాడిఫికేషన్ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఏడాది జూన్ 25న ఉభయ జిల్లాలోని మైదుకూరు, రైల్వేకోడూరు వ్యవసాయశాఖ ఎడిఎలను ప్రభుత్వం బదిలీ చేసింది. అనంతరం అనివార్య కారణాల రీత్యా వారిని ఆయా జిల్లాల జెడి కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. అనంతరం ప్రభుత్వం గురువారం మైదుకూరు ఎడిఎ వడ్డమాను వెంకటసుబ్బయ్యను బద్వేల్‌కు, రైల్వేకోడూరు ఎడిఎ కందుల కవితను చిత్తూరు జిల్లా నగరికి బదిలీ చేస్తూ మాడిఫికేషన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇద్దరు ఎడిఎలు శుక్రవారం రిలీవ్‌పై వెళ్లి ఆయా ప్రాంతాల్లో బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

విద్యార్థుల అభ్యసనంపై ప్రత్యేక దృష్టి

- డైట్ సీనియర్ లెక్చరర్ నరసింహారెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసనంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఉదయం కొత్తపేటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై అధ్యయనం చేపట్టారు. గత ఏడాది 3వ తరగతి పూర్తి చేసుకుని ప్రస్తుతం 4వ తరగతిలో ఉన్న 20 మంది విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తెలుగు, ఆంగ్లం, గణితంలలో ఏ విధంగా ఉన్నాయో పరిశీలించి నమోదు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో వినడం, మాట్లాడ్డం, చదవడం, రాయడం వంటి కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా బోధన చేయడం ప్రాథమిక విద్యలో ప్రధానమన్నారు. తెలుగు, ఆంగ్లం భాషల పిరియడ్‌లలో అందమైన చేతి రాత వచ్చేలా రోజు ప్రాక్టీస్ చేయించాలన్నారు. గణిత బోధనలో తరగతి వారీగా పట్టికలపై మౌఖిక సాధనను చేపట్టాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను జోడించి బోధన చేయడం ద్వారా విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటారన్నారు. ఇందుకోసం తరగతి వారీ చార్టులు, కథల పుస్తకాలు, డ్రాయింగ్, పెయింటింగ్ సామాగ్రి, వర్క్ షీట్లు, వర్క్ బుక్కులు, పోస్టర్లు, క్రాఫ్ట్ వస్తువుల వంటి అభ్యసన సామగ్రిని ప్రతి విద్యార్థికీ సమకూర్చాలని చెప్పారు. నో బ్యాగ్ డే రోజు పేపర్ కటింగ్‌లు, డ్రాయింగ్, పాటలు, నృత్యం వంటి వినూత్న కార్యక్రమాలలో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటయ్య, శ్రీవాణి, వనజాక్షి పాల్గొన్నారు.

సమష్టి కృషితో డిపోల అభివృద్ధి

- ఇయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

సమష్టి కృషితో ఆర్‌టిసి డిపోలను అభివృద్ధి పథంలో నడిపిద్దామని మదనపల్లె ఎపిఎస్ ఆర్‌టిసి 1, 2 డిపో మేనేజర్లకు ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎన్.నాగూర్ వలి పిలుపునిచ్చారు. గురువారం మదనపల్లి-1 డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డితో సమావేశమయ్యారు. మదనపల్లి-1 డిపో గ్యారేజీలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డిపో అభివృద్ధికి చేపట్టవలసిన కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ డిపో సమస్యలను ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆర్‌టిసి బస్టాండ్ ప్రాంగణంలో సిసి రోడ్డు నిర్మాణాలను పూర్తి చేస్తామని తెలిపారు. మరుగుదొడ్లను నిర్మించి పలు అభివృద్ధి పనుల కొరకు ప్రతిపాదనలను రూపొందించి తగినన్న నిధులు మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఆర్‌టిసి డిపోల మేనేజర్ల సహకారంతో రెండు డిపోల అభివృద్ధి, ఆర్‌టిసి కార్మికుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంప్లాయీస్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.వి.కుమార్, అన్నమయ్య జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సీ ఏ బాబు, మదనపల్లి-1 ఇయు డిపో సెక్రటరీ కె.ఈశ్వరప్ప, గ్యారేజ్ ప్రెసిడెంట్, సెక్రెటరీ ఎస్.ఎం.బాషా, జి.రాజశేఖర్,మాజీ డిపో కార్యదర్శి బిఎస్ఆర్ రెడ్డి, మహిళా సభ్యులు పి.శారద, జి.రత్నమ్మ, కె.అలియా, ఈయు సభ్యులు టి.వి.రమణ, జి.హెచ్ బాబు, ఆర్‌టిసి కార్మికులు పాల్గొన్నారు.

ఉధృతంగా ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

బి.కొత్తకోట : నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి - బి.కొత్తకోట

మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెను ప్రభుత్వం విరమింపచేసేందుకు చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు అన్నారు. గురువారం నగర పంచాయతీ కార్యాలయం ముందు సమ్మె కొనసాగింపు కార్యక్రమంలో సందర్భంగా దిగువ బస్టాండ్ నుండి జ్యోతి బస్టాండ్ సర్కిల్ మీదుగా బైపాస్ రోడ్ నుండి తిరిగి పంచాయతీ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు 36 ఇచ్చి 17 నెలల పాటైన అమలు చేయ డంలో నిర్లక్ష్యం తగదని ప్రభుత్వాన్ని కోరారు. నిత్యం విషవాయువులతో సహవాసం చేస్తూ అనేక వ్యాధులు బారిన పడుతూ తమ పిల్లలను చదివించలేక అద్దెలు కట్టుకోలేక పెరిగిన ధరలతో సరైన తిండి తినలేక పోషకాహార లోపంతో బాధపడుతూ అనేక వ్యాధిగ్రస్తులై ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇప్పటికైనా పని గంటలు పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని పనిభారం తగ్గించాలని, గత సమ్మె కాలపు అమలు చేయాలని, ఆప్కాస్‌లో కొనసాగిస్తూ కనీస వేతనం రూ.26 వేలు ఇచ్చేంత వరకు సమ్మె ఆగదని పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు తమ వంతు సహకారాన్ని ఇస్తామని సమగ్ర శిక్ష ఉద్యోగులు నరసింహులు, రమణ, శ్రీనివాసులు తెలిపారు. యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నీలేష్, గ్రామ పంచాయతీ కార్మకుల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సురేంద్రబాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు వేతనం తీసుకునేటప్పుడు గౌరవ వేతనం కలవారని, సంక్షేమ పథకాలు పొందేటప్పుడు ప్రభుత్వ ఉద్యో గులమని చెప్పడం ప్రభుత్వం యొక్క ద్వంద్వ వైఖరి అర్థమవుతుందని వెంటనే షరతులు లేని సంక్షేమ పథకాలు ఇచ్చి మున్సిపల్ కార్మికులను ఆదుకోవాలని తెలిపారు. కార్యక్ర మంలో మున్సిపల్ యూనియన్ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శివ శంకర్, మండల కార్యదర్శి కోశాధికారి వెంకటేష్, వెంకటరమణ, గోపాల్, శివ, రామాంజులమ్మ, భారతమ్మ, అంజమ్మ, శ్రీరాములు పాల్గొన్నారు.

మదనపల్లె అర్బన్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు మున్సిపల్ కమిషనర్ ప్రమీలకు సమ్మె నోటీసు ఇచ్చారు. కార్యాలయం ముందు న్యాయమైన డిమాండ్లు, సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, రామచంద్ర, చిన్నరెడ్డెప్ప, కృష్ణప్ప, రాజు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు : మున్సిపల్ కార్మికుల సమ్మె సంపూర్ణంగా జరుగుతోందని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి తక్షణం ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ అన్నారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పి.జాన్ ప్రసాద్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో డిప్యూటీ ఎంపిడిఒ

పంచాయతీ కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి-కలకడ

పంచాయతీ కార్యదర్శుల ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని డిప్యూటీ ఎంపిడిఒ ప్రతాపరెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రమైన కలకడ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పంచాయితీ కార్యదర్శుల ఎన్నికలను డిప్యూటీ ఎంపిడిఒ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఎన్నికలలో పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులుగా కె.దేవేంద్ర, ఉపాధ్యక్షులుగా ఆర్.నందిని, ఐ.సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శిగా పి.జగన్నాథంరెడ్డి కోశాధికారిగా ఎస్.శైలజ మీడియా ప్రతినిధిగా పి.రెడ్డిరాణి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. పంచాయతీ కార్యద ర్శుల సభ్యులుగా మధుమాలిని, నరేంద్రకుమార్, ఆయేషా, రవీంద్రనాయక్, గిరిధర్, జయ చంద్ర, వేణు లను ఎన్నుకున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడిగా ఎన్నుకోవడం సంతోష దాయకమని కె.దేవేంద్ర తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు ఉన్న సమస్యలపై ఎనలేని పోరాటం చేసి పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.

వేలం పాట ఆదాయం రూ.1.41లక్షలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

శ్రీ పాలేటమ్మ దేవస్థానానికి రూ.1.41 లక్షలు ఆదాయం సమకూరినట్లు దేవాదాయ శాఖ ఇఒ రమణ తెలిపారు. గురువారం దేవాదాయశాఖ అధికారులు రవికిరణ్‌కుమార్, బిసిఅంకన్న, రాజశేఖర్‌తో కలిసి నిమ్మనపల్లి గ్రామ దేవత శ్రీ పాలేటమ్మ దేవస్థానానికి సంబంధించిన వ్యవసాయ భూములకు బహిరంగ వేలం పాటను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ రమణ మాట్లాడుతూ మండలంలోని నిమ్మనపల్లి గ్రామం, దేవళంకురవపల్లెలో వెలసిన చరిత్ర కలిగిన శ్రీ పాలేటమ్మ నిమ్మనపల్లి గ్రామ దేవతగా వెలుగొందు తున్నాదన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా అమ్మవారి ఆలయ నిర్వహణ, పూజా కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయన్నారు. ఈ క్రమంలో ఆలయానికి సంబంధించిన వ్యవసాయ భూములకు మూడు సంవత్సరాల (17-07-2025 నుంచి 16-07-2028) కాల పరిమితికి బహిరంగ వేలం పాటను నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో సర్వేనెంబర్ 184 లోని 4.20 ఎకరాల వ్యవసాయ భూమిని దేవళంకురవపల్లెకు చెందిన బి.శ్రీనివాసులు సంవత్సరానికి రూ.43 వేలు చొప్పున మూడేళ్లకు రూ.1.29లక్షలకు, సర్వేనెంబర్ 361లోని 52 సెంట్లు వ్యవసాయ భూమిని దేవళంకురవపల్లెకు చెందిన బి.భూపతి ఏడాదికి రూ.1000లు చొప్పున మూడేళ్లకు రూ.3వేలకు, సర్వేనెంబర్ 585లోని 60 సెంట్లు వ్యవసాయ భూమిని నిమ్మనపల్లెకు చెందిన సాయిప్రసాద్‌రెడ్డి ఏడాదికి రూ.3100లు చొప్పున మూడేళ్లకు రూ.9,300లకు దక్కించుకు న్నారని తెలిపారు. మొత్తంగా మూడు సంవత్సరాల కాల పరిమితికి దేవస్థానం భూములను కౌలుకు ఇవ్వడం ద్వారా రూ.1,41,300లు ఆదాయం సమకూరిందని తెలిపారు. ఈ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఉపయోగిస్తామన్నారు. నిమ్మనపల్లెకు చెందిన సాయిప్రసాద్‌రెడ్డి పాలేటెమ్మ దేవస్థానం చుట్టూ నూతన ప్రహరీ నిర్మిస్తానని తెలపడం సంతోషకరమన్నారు. త్వరలోనే ప్రహరీ నిర్మాణ పనులను చేపట్టబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సునీల్‌రెడ్డి, గ్రామస్తులు శ్రీనివాసులు, భూపతి, పుర్రా వెంకట రమణ, నరేష్, సురేంద్ర, నరసింహులు, ఆలయఅర్చకులు నాగరాజా పాల్గొన్నారు.

జాతీయ కార్యదర్శిగా భాస్కరాచారి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్వర్ణకారుల ఐక్యత, అభివృద్ధి, ఆరోగ్యం, సంక్షేమం కోసం డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి అందిస్తున్న సేవలను గుర్తించిన అఖిల భారతీయ స్వర్ణకార సంఘం జాతీయ కార్యదర్శిగా ఏపి నుండి ఎంపిక చేశామని జాతీయ అధ్యక్షుడు యశ్‌పాల్ చౌహాన్, జాతీయ ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్, జాతీయ ట్రెజరర్ మనోహర్ సింగ్ గురువారం నియామకపత్రాన్ని పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారతీయ స్వర్ణకార సంఘం ప్రయోజనాల ను దృష్టిలో పెట్టుకుని పూర్తి స్థాయిలో అంకితభావం, నిబద్ధతతో సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. స్వర్ణకారులు, దేశ ప్రయోజనం కోసం సంస్థలో విశ్వసనీయంగా సేవలు అందించేందుకు అవకాశం ఇచ్చిన అఖిల భారతీయ స్వర్ణకార సంఘం జాతీయ కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. భాస్కరాచారి నియామకం పట్ల స్థానిక స్వర్ణకార సంఘం నాయకులు, బిసి సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

ఐటిఐలో ప్రాక్టికల్ పరీక్షలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

స్థానిక టిఎన్ విశ్వనాథ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వం ఐటిఐలో గురువారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు జరిగాయి. చీఫ్ ఎగ్జామినర్ ఇఒ నాగరాజు ఆధ్వర్యంలో ఇన్విజిలేటర్లుగా వెంకటరమణ మైథిలి సురేంద్ర రెడ్డిలు పరీక్షలు నిర్వహించారు. ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌లో 34 మందికి 34 మంది ఫిట్టర్ ట్రేడ్‌లో 12 మందికి గాను 10 మంది, సివిల్‌లో 12 మందికి గాను 11 పరీక్షకు హాజరైనట్లు చీఫ్ ఎగ్జామినర్ తెలిపారు.

నేడు పుల్లంపేట మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-పుల్లంపేట : మండల ప్రజా పరిషత్ సభ భవనం నందు నేడు ఉదయం 10.30 నిమిషాలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ జయశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు హాజరు అవుతారని తెలిపారు. మండలానికి సంబంధించిన అధికారులు ప్రగతి నివేదికలతో తప్పనిసరిగా హాజరవ్వాలని సూచించారు.

ఉపాధ్యాయ కరదీపికలు పంపిణీ

ప్రజాశక్తి-నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీలోని, నాగిరెడ్డిపల్లి జెడ్‌పి హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ రాష్ట్ర ప్రభుత్వంచే ఉపాధ్యాయులకు సరఫరా చేయబడిన కరదీపికలను గురు వారం సాయంత్రం పంపిణీ చేశారు. 6 నుంచి 10 తరగతులకు బోధించే అందరు ఉపాధ్యాయుల కొరకు పాఠశాల విద్యాశాఖ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ, సమగ్ర శిక్ష వారు ఉపాధ్యాయ కరదీపికలను రూపొందించి పాఠ శాలలకు చేరవేసింది. ఇది ఉపాధ్యాయ వనరుగా విద్యార్థుల సామర్థ్య ఆధారిత బోధనకు అభ్యసనకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. వీటిని సద్విని యోగం చేసుకొని విద్యార్థుల భవిష్యత్తుకు పాటుపడాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో గ్లోరీ కిరణ్ ఉజాల, శిల్పి ఆనందచారి, జివి.ప్రసాద్‌రావు, రమణమ్మ, వెంకటరమణ, గీత, జ్యోతిప్రియా పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-నందలూరు : మండలంలోని పాటూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఎగువ కుమ్మరపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం మారం సుబ్రహ్మణ్యం(64) అనే వృద్ధుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. మృతుని కుమారుడు మారం శంకరయ్య తెలిపిన వివరాల మేరకు తన తండ్రి సాయంత్రం 6 గంటల సమయంలో బహిర్భూమి వెళ్లి నీటి తొట్టి వద్ద విద్యుత్ వైర్ తగిలి విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు తెలిపాడు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు సంఘటన స్థలికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

ప్రజాశక్తి-పీలేరు

కారంచేడు అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం అంటూ ప్రజా సంఘాల నాయకులు నినాదాలు చేశారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు, పీలేరు నియోజకవర్గ ఎంఎస్‌పి ఇన్‌ఛార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కారంచేడు మృతవీరుల చిత్రపటాలకు పూలు చల్లి నివాళులర్పించారు. కార్యక్రమంలో వెంకటరమణ, చంద్రయ్య, వెంకటరమణ, విజయ భాస్కర పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా కియోస్క్ యంత్రాలు

ప్రజాశక్తి-వీరబల్లి

రైతు భరోసా కేంద్రాల్లో గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కియోస్క్ యంత్రాలు అలంకార ప్రాయంగా మారాయి. అన్నదాతలకు మెరుగైన సేవలు అందిస్తామని గత వైసిపి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసింది. విత్తనాలు, ఎరువులు, పంట కొనుగోలు, తదితరాలు కియోస్క్ యంత్రాలు ద్వారా నిర్వహించాలని లక్షలాది వ్యయంతో కొనుగోలు చేసి కేంద్రాలకు సరఫరా చేసింది. రైతులకు పంట సాగులో మెలకువలు, యాజమాన్య పద్ధతులు, ఎరువులు, పురుగు మందుల వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు డిస్‌ప్లే పరికరాల, టివిలను మండలంలో 12 రైతు సేవా కేంద్రాలు ఉండగా 11 సేవా కేంద్రాలకు కియోస్క్‌లు, డిస్‌ప్లే పరికరాలు అందించారు. అప్పట్లో ఒక్కో కియోస్క్ రూ.75 వేలు, టివికి రూ.45 వేలు చొప్పున వ్యయం చేశారు. వీటి కొను గోలుకు మండలంలో రూ.1.32. కోట్లు వరకు ఖర్చు పెట్టారు. కొన్ని నెలల పాటు మాత్రమే వీటిని వినియోగించారు. క్రమంగా మూలకు చేరాయి. సరైన నిర్వహణ లేక బ్యాటరీలు పనిచేయక, పలుచోట్ల విద్యుత్తు సరఫరా, ఇంటర్నెట్, సౌకర్యం లేకపోవడం తదితర సమస్యలతో నిరుపయోగంగా మారాయి. కొన్నిచోట్ల టివిలు ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. గ్రామ సచివాలయ పరిధిలో కొన్ని చోట్ల రైతు సేవా కేంద్రాలకు భవనాలు ఉన్నాయి. కేంద్రాలులేని ప్రాంతంలో సచివాలయం లోనే కియోస్క్ యంత్రాలు, టివిలు మూలకు చేరి చాలా చోట్ల నిరుపయోగంగా మారాయి. ప్రస్తుతం సిబ్బంది సెల్ ఫోన్లో వ్యవసాయ శాఖకు సంబంధించిన అన్ని రకాల సేవలు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వానికి సరైన ప్రణాళిక లేకుండా కియోస్క్ టీవీలు కొనుగోలు చేసిందని రైతు సంఘాలు ప్రతినిధులు విమర్శిస్తున్నారు. ఆయా కంపెనీలకు లబ్ధి చేకూర్చడానికి పెద్ద ఎత్తున ప్రజాధనాన్ని వృధా చేసిందని ఆరోపిస్తున్నారు.

నిరుపయోగంగా ఉన్న కియోస్క్ యంత్రం

కూటమి ప్రభుత్వమైనా వాటిని వినియోగంలోకి తేవాలన్నారు.

ప్రభుత్వ నిర్ణయం మీద ఆధారపడింది

ప్రస్తుతం గ్రామస్థాయిలో పనిచేసే విఎఎలు, ఎంపిడిఒలు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, యంత్ర పరికరాలు, ఇ-పంట నమోదు తదితర విషయాలన్నీ చరవాణి ద్వారా నమోదు చేస్తున్నారు. టివిలు పనిచేస్తున్నాయి. రైతుల సమావేశాలు ఉన్నప్పుడు టివిల ద్వారా వ్యవసా యానికి సంబంధించిన రైతులకు వీడియోలు చూపిస్తాము. నేడు కియోస్క్ లను ఎవరు వినియోగించడం లేదు. పలు చోట్ల యంత్రాలు నిరుప యోగం గా మారాయని తెలిసింది. సమస్యను ఉన్నత అధికారులు దృష్టికి తీసుకవెళ్తాం.

-స్వాతి,ఎఒ, వీరబల్లి

పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ

పుల్లంపేట : అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎంపిడిఒ

ప్రజాశక్తి-రామపురం

పంచాయతీ పురోగతి సూచికపై సచివాల కార్యదర్శులకు, సిబ్బందికి గురువారం స్థానిక ఎంపిడిఒ సభా భవనంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులు అర్పించి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ జాషువా మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధి చెందినదిగా గుర్తింపు పొందాలంటే ముఖ్యంగా తొమ్మిది అంశాలను పరిగణలోకి తీసుకోవాన్నారు. పేదరికంలేని మెరుగైన జీవనోపాదులు, ఆరోగ్యం, బాలల హితము, నీటిసమృద్ధి, పరిశుభ్రత, పచ్చదనం, స్వయం సమృద్ధి కలిగిన మౌలిక సదుపాయాలు, సామాజిక న్యాయం, భద్రత, సుపరిపాలన, మహిళలహిత అంశాలు గ్రామ పంచాయతీలో ఉన్నట్లయితే ఆ గ్రామపంచాయతీ అభివృద్ధి చెందినట్లు గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ రామకృష్ణుడు ఉపాధిహామీ ఎపిఒ పెంచలయ్య వెలుగు ఎపిఎం దేవయాని, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుజాత, కార్యదర్శులు నాగమణి, మధుసూదన్‌రెడ్డి, బిందు, 13 గ్రామ పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు. **గాలివీడు :** గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపిడిఒ చంద్రమౌళీశ్వర్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు. **పుల్లంపేట :** ప్రతి గ్రామ పంచాయతీ పురోగతి, సుస్థిరత సాధించేలా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఎఒ శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ 2.0 ఆర్థిక ఏడాదికి సంబంధించి పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎఎన్ఎం లకు, మండల్ లెవెల్ ఆఫీసర్లకు గురువారం ఒకరోజు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఎఒ శ్రీధర్ రెడ్డి, ఇంచార్జ్, ఇఒపిఆర్‌డి ముత్తయ్య, మహేష్, పశు వైద్యాధికారి సుధీష్, ఎపిఒ శ్రీనివాసులు, ఏపిఎం సుబ్బలక్ష్మమ్మ, అంగన్వాడి సూపర్‌వైజర్ జయలక్ష్మి, మండల సిబ్బంది పాల్గొన్నారు. **చిన్నమండె :** ఎంపిడిఒ రామచంద్ర ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో ఎఇఒ శివ నాయక్, పంచాయతీ సెక్రెటరీలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పథకాలపై అధికార పక్షాన్ని నిలదీయండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-వీరబల్లి

సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంపై అధికార పక్షాన్ని ప్రజలు నిలదీయాలని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మట్లి పంచాయతీ చందన వ్యాలీలో చంద్రబాబు రీకాలింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆకేపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మమ్మల్ని నమ్మండి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామంటూ మోసపూరితంగా నమ్మించి ఓట్లు వేయించుకున్నారని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారని, పవన్‌కల్యాణ్ ఉపముఖ్యమంత్రి అయ్యారని, బిజెపి నాయకులు మంత్రులు అయ్యారని, కానీ ప్రజలకు మాత్రం పథకాలు ఇవ్వలేదని విమర్శించారు. చంద్రబాబు పథకాలు ఇవ్వక పోవడంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. వైసిపి ప్రతి ఇంటికి వెళ్లి బాబుష్యూరిటీ-మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయించి వారికి ఎంత రావాలి, ఎంత ఇచ్చారనే కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. మోస పోయిన వారికి మనం అండగా నిలబడాలని పోరాటం చేసి ప్రజలకు మేలు జరిగేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని ప్రజలకు బాబు మోసం గురించి పూర్తిగా తెలియజేయాలని సూచించారు. అనంతరం బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అనీషారెడ్డి, మాజీ ఎంపిపి

బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి

విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఎంపిపిల సంఘం ఉపాధ్యక్షులు రాజేంద్రనాథ్‌రెడ్డి, వైసిపి యువజన విభాగం ప్రధాన కార్యదర్శి వివేకానంద రెడ్డి, రాష్ట్ర పంచాయతీ విభాగం ప్రధాన కార్యదర్శి గాలివీటి వీరనాగిరెడ్డి, జడ్‌పిటిసి శివరం గౌడ్, మండల కన్వీనర్ మణిరాజు, మాజీ ఎంపిపి నాగభూషణం, కుళాయి రెడ్డి, ధర్మారెడ్డి, చందన వ్యాల్యూ చైర్మన్ సంతోష్‌రెడ్డి, ఎంపి టిసిలు, సర్పంచులు, నరేష్‌స్వామి, నాయకులు పాల్గొన్నారు.

నకిలీ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

ఎరువుల దుకాణంలో పురుగు మందులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

ప్రజాశక్తి-ములకలచెరువు

ఎరువులు విక్రయాల్లో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్, టాస్కోర్స్ అధికారి చంద్రశేఖర్, ఎడిఎ ఎల్లప్ప అన్నారు. ములకలచెరువు, కురబలకోట మండలాల్లోని ఎరువులు దుకాణాలను తనిఖీ చేశారు. విజిలెన్స్ అధికారులు వస్తున్నట్లు ముందస్తుగా సమాచారం రావడంతో పలు దుకాణాలు మూతపడ్డాయి. ములకలచెరువు, కురబలకోట మండలాల్లోని ఎరువులు దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ వివరాలు, బిల్స్, రైతులకు ఇస్తున్న రోదు బుక్కులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎంఆర్‌పి ధరలకే ఎరువులను విక్రయించాలన్నారు. దుకాణాల వద్ద స్టాక్ వివరాలు, వాటి ధరలను కూడా బోర్డులలో నమోదు చేయాలన్నారు. కాలపరిమితి చెందిన మందులను దుకాణాల్లో ఉంచరాదని, ఆ మందులను రైతులకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తామన్నారు నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు విజిలెన్స్ అధికారులు తనిఖీలకు వస్తున్నారన్న విషయం తెలుసుకున్న దుకాణాదారులు గత రెండు రోజులుగా దుకాణాలు మూసివేశారు. కార్యక్రమంలో ఎఒలు పవన్, స్రవంతి, అజిత ఉన్నారు

పేదలను సంపన్నులను చేసేందుకే పి4

ప్రజాశక్తి-వీరవల్లి

రాష్ట్ర ప్రభుత్వం పేదలను సంపన్నులు చేయడమే పి4 లక్ష్యమని రిసోర్స్ పర్సన్ దీప్తి పేర్కొన్నారు. గురువారం మండలంలోని సానిపాయి పంచాయతీ సచివాలయంలో జిరో ప్రాపర్టీ పి-4 గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమానికి పి-4 రిసోర్స్ పర్సన్ దీప్తి పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో బంగారు కుటుంబాలలో అర్హత గల వారిని, అనర్హత గల వారిని ముదింపు చేస్తారని అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న వారిని గుర్తించి వారి అభ్యున్నతికి దాతల ద్వారా సహాయ సహకారాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటారని చెప్పారు. నిరుపేదలైన 20 శాతం మందికి చేయూతనిచ్చే విధంగా ప్రభుత్వం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసిందని అన్నారు. పి-4 గుర్తించిన కుటుంబాలకు బంగారు కుటుంబాలుగా నామకరణం చేసిందని చెప్పారు. ఎంపిక చేసిన కుటుంబాలలో పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ఉద్యోగ, ఉపాధి, కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి రహీం, మాజీ

మాట్లాడుతున్న పి4 రిసోర్స్‌పర్సన్ దీప్తి

సర్పంచ్ వెంకటరమణ, తెలుగు యువత కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-పుల్లంపేట : ప్రభుత్వ బదిలీల్లో భాగంగా మండల పరిధిలోని కొండంపల్లె ఎంపిపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి రాజంపేట మండలం సిద్దలపల్లికు, ఉపాధ్యాయుడు సిద్దయ్య పుల్లంపేట మండలం పుత్తనవారిపల్లెకు బదిలీ అయ్యారు. వారు బదిలీ అయి ఆయన సందర్భంగా సహోపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. దుశ్శాలువాతో వారికి ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను తమ కన్నబిడ్డల వల్లే చూసుకుని వారికి విద్యను బోధించిన వారిని తాము ఎప్పటికీ మరువలేమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఇఒ చక్రధర్ రాజు మాట్లాడుతూ ఉద్యోగులు బదిలీ సాధారణమని కానీ వారు పని చేసే పని చేసే చోట విద్యార్థులు ప్రజల ఆదరాభిమానాలు సంపాదించుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. మండల వైద్యాధికారి మనోజ్ చంద్ర మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గొప్ప వ్యక్తి గురువని అన్నారు. కార్యక్రమంలో పిబిజి పల్లె ప్రధాన ఉపాధ్యాయులు మురళీధర్, పాఠశాల కమిటీ చైర్మన్ టంగుటూరి లక్ష్మీదేవి, కొండంపల్లె యూత్ సంఘం అధ్యక్షులు కోటేశ్వరరావు, ఎలక చర్ల మనోహర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో గురుప్రసాద్

అంతర్జాతీయ పోటీలకు శ్రీజ్ఞానాంబిక విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-మదనపల్లె

పట్టణానికి చెందిన శ్రీజ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థులు త్రోబాల్, ఉడ్ బాల్ అంతర్జా తీయ పోటీలకు ఎంపికయ్యారు. కాలేజీ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కరెస్పాం డెంట్ ఆర్.గురుప్రసాద్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇటీవలి కాలంలో మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన జాతీయస్థాయి ఉడ్ బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన సతీష్ (పురుషుల విభాగం), జానకమ్మ (మహిళల విభాగం)లు జాతీయ జట్టుకు ఎంపికయ్యారని అన్నారు. వారు వచ్చే నెల ఇండోనేషియాలో జరగనున్న అంతర్జాతీయ ఉడ్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరపున ప్రాతి నిధ్యం వహించనున్నారు. చెన్నైలో జరిగిన జాతీయ త్రోబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి పురుషోత్తం కూడా జాతీయ త్రోబాల్ జట్టుకు ఎంపికయ్యాడు. అతను శ్రీలంకలో వచ్చే నెల నిర్వహించనున్న అంతర్జాతీయ త్రోబాల్ పోటీల్లో పాల్గొననున్నాడు. విదేశాలకు ప్రయాణించేందుకు తలపెట్టిన ముగ్గురు క్రీడాకారులకు ఒక్కొక్కరికి రూ.50వేలు చొప్పున మొత్తంగా రూ.1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని కళాశాల నిర్వ హణ అందించిందని గురుప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రమాదేవి, శారీరక విద్యా విభాగాధిపతులు శరత్, జగదీష్ అభినందించారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని బండపల్లి పంచాయతీ ప్రేమాలయంలోని వృద్ధాశ్రమంలో గురువారం లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ షేక్ మొహమ్మద్ ఆధ్వర్యంలో గాలివీడు మండలం నూలివీడు పంచాయతీ నక్కలవాండ్లపల్లెకు చెందిన సుద్దు మల్ల వీరాంజనేయులు, మల్లికార్జున తమ తల్లి నాలుగవ వర్ధంతి సందర్భంగా ప్రేమాలయంలోని వృద్ధులకు తమ తల్లి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తల్లి జ్ఞాపకార్థంగా వృద్ధులకు అన్న దానం చేయడం సంతోషంగా ఉందన్నారు. మా కుటుంబాలలో ఎలాంటి కార్యక్రమాలు జరుపు కున్న లయన్స్ క్లబ్ వారి సహకారంతో సేవా కార్యక్రమాలు జరుపుకుంటామని తెలిపారు. కార్యక్ర మంలో లయన్స్‌క్లబ్ కోశాధికారి మనోహరాజు, సభ్యులు షంషీర్‌వల్లి దాత కుటుంబ సభ్యులు ప్రేమాలయం మేనేజర్ సుబ్బయ్య, దేవనాథరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న డిఇఒ సుబ్రహ్మణ్యం

ప్రాథమిక పాఠశాలల్లో డిఇఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-సుండుపల్లి : మండల పరిధిలోని దిగువగుల్లవాండ్లపల్లిలోని ప్రాథమిక పాఠశా లను డిఇఒ సుబ్రహ్మణ్యం ఆకస్మింగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల బయోమెట్రిక్, విద్యార్థుల హాజరు పట్టిక పరిశీలించారు. మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డిఇఒ వెంట ఎంఇఒ వెంకటేష్‌నాయక్, హెచ్‌ఎం శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన చంద్రబాబుతోనే సాధ్యం

ప్రజాశక్తి-గాలివీడు

అభివృద్ధి, సంక్షేమ పాలన సిఎం చంద్రబాబుతోనే సాధ్యమని టిడిపి నాయకుల పేర్కొన్నారు. మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 13వేలు, దీపం పథకం కింద అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు చొప్పున రాష్ట్రంలో కోట్ల బడ్జెట్ కేటాయించిందని, అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారం భిస్తున్నట్లు తెలిపారు. ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులకు, నెలకురూ.4వేలు, విభిన్న ప్రతిభా వంతులకు రూ.6వేలు కిడ్నీ డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10వేలు అందిస్తోందన్నారు కార్యక్రమంలో కుడుముల రమణారెడ్డి, కదిరిరెడ్డి, భద్రప్ప నాయుడు, రామ్మోహన్ నాయుడు, రమణయ్య, గూడుసాబ్, పాపా సాబ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

క్రైం కార్నర్

ముగ్గురు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సంఘటనలు గురువారం వెలుగు చూశాయి. బాధితులు తెలిపిన కథనాల మేరకు.. మదనపల్లె మండలం, పాశంవారిపల్లికి చెందిన వెంకట్రమణ కుమారుడు సురేష్ ఆటో నడుపుకుంటూ జీవనం చేస్తున్నాడు. ఇతడు స్థానికంగా ఉన్న జయన్న దగ్గర రూ.2 లక్షలు అప్పు చేశాడు. అధిక వడ్డీ కావడంతో ఇందు కుగాను సుమారుగా రూ.3.5 లక్షలకు పైగా అప్పు చెల్లించాడు. తనకు ఇంకా రూ.10 లక్షలు ఇవ్వాలని జయన్న ఒత్తిడి చేయడంతో భార్య గౌసియా ను తీసుకొని సురేష్ బెంగళూరు పారిపోయాడు. ఈ క్రమంలో తిరిగి స్వగ్రామానికి రాగా జయన్న గుర్తించి తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఎస్ఐ సురేష్‌ను స్టేషన్‌కు పిలిపించి వారికి డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో తీవ్ర మనస్థాపానికి గురైన సురేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితుడిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మదనపల్లె పట్టణం, వాల్మీకి వీధికి చెందిన నర్సింహులు కుమారుడుబాబు స్థానికంగా అల్లనేరేడు పండ్ల మండిని నిర్వహిస్తున్నాడు. స్థానికంగా ఉన్న జయమ్మ, అరుణ వద్ద సుమారు రూ. 7 లక్షల వరకు అప్పులు చేశాడు. అధిక వడ్డీలు కావడంతో వారికి ఇప్పటికే రూ. 12లక్షలకు పైగా చెల్లించాడు. తమ అప్పు తీరలేదని ఇంకా రూ. 11 లక్షలు డబ్బులు ఇవ్వాలని వారు గొడవ చేశారు. అవమానకరంగా మాట్లాడి నిలదీయడంతో తీవ్ర మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితున్ని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మదనపల్లె పట్టణం చౌడేశ్వరి నగర్‌కు చెందిన నాగేశ్వరి కుటుంబ సమస్యలపై ఇంట్లో గొడవ పడింది. తీవ్ర మనస్తాపానికి గురై వాస్మాల్ ద్రావణం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు బాధితు రాలిని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆయా పరిధిలోని పోలీసులు ఈ సంఘటనలపై విచారణ చేపట్టారు.